# చదువు

◆ అడబాల వి.వి.సత్యనారాయణ ◆

## ''చెరువులో పద్మములు ఉండును. ఆకాశములో నక్షత్రములుండును వరిచేనులో వరిపంటపండును...''

బుల్లి సత్తిగాడి రెండో కొడుకు ఆకాశం అదిరి పోయేట్టూ— భూతల్లి కదలిపోయేట్టూ గొంతెత్తా చిందుకుని చదువుతుంటే ఓ తండ్రిగా అతగాడి మనసు సుదూర వీధుల్లో విహరిస్తోంది.

''ఓసోస్... కొడుకు పేద్ద గవరనేరయిపోతే నువ్వోకలకటేరు వైపోయీ ఇద్దరూ గలిసి రాజ్జాలు ఏలేత్తారన్నమాట...''

సుందరమ్మ రోజుకోవిధంగానూ పూటకో పద్దతిగానూ మొగుణ్ణి దెప్పి పొడుస్తానే— ''రారా కన్నా రెండు ముద్దలు మింగుదువుగాని'' అంటూ కొడుకుని ఒళ్ళోకి లాక్కుంటుంది.

''ఒరే పదమారావు. నువ్వెట్టా పదూతావో ఏంటో. పెద్ద ఇస్కూలు దాటి కాలేజీలు పూరితి జేసి ఆంద్రాకి గొప్పోడివవ్వాల'' ఇది ఆ పిచ్చి తండ్రి ఆశయం... ఆ మాటన్నప్పుడల్లా పద్మారావు ''ఏంటినాన్నా'' అంటాడు.

అనగానే దగ్గరికి లాక్కుని ఆశగా ఓ ముద్దు పెట్టుకుంటాడు.

''ఏమే సుందరమ్మా ఇట్టారావే...'' అన్నాడు 'బుల్లిసత్తిగాడు'.

ఎంతో పెద్ద అవసరమొచ్చినప్పుడో — ప్రేమాతిశయం తీవ్రస్థాయిలో పొంగినప్పుడో — ఎవడైనా ఓ బాణం లాంటి మాటని గుచ్చినప్పుడో తప్ప ఆ స్థాయిలో పిలవడు.

''ఉహూ నేనిప్పుడు రానుగాకరాను... సేపముక్కలు ఉప్పులో ఏసి శానా సేపైనాది... ఆటిని తోమి కూర పొయ్యి మీదికేసిగాని నీ మాట ఇనను గాక ఇనను'' అంది.

''ఓ సిసీ సేపల కూర దొంగల్దోలా... నీమాటే నెగ్గే... అంటూ కుడి చెయ్యిపట్టుకుని లాగేడు.

ప్పర్శకు కరిగింది సుందరమ్మ...

మొగుడి కళ్ళల్లో రోషంతో కూడిన 'కన్నీటి ముక్క' విలవిల్లాడుతోంది.

''ఏటి అట్టాగున్నావ్... కోమిటి పద్దయ్య మళ్లీ బాకీగాని అడిగేడా''.

''ఉహూ''.

''మరేంటంట...''

''ఎంకటరాయుడు బాబు ఎంతమాటన్నాడో ఇన్నావా...''

''సెప్పు''

''సెతీ అడుక్కుతినీ నా కొడుకూ పదివేత్తే ఉజ్జోగాలు గాల్లోంచి ఊడిపడతయ్యా'' అన్నారు.

●●●

**మన పద్దయ్య కి ఉజ్జోగమొచ్చే సరికి మనం సచ్చిపోతమే మోనే!**

●●●

''ఆ బాబు ఎదైనా అనొచ్చు... ఈ ఊరికి పెద్దకామందు...''

''ఛత్... ఆ మాటంటే నా గుండెల్లో ముల్లు దిగినట్టయి నాదే... మన కొడుకు పదువు కోడం ఆరికిట్టం లేదన్నమాట...''

''అంటే అన్నిద్దూ... ఆరి నోరు పెద్దది... ఆరి బతుకులూ పెద్ద బతుకులు... అంతటి పెద్దాయన ఓ మాట ఇసిరినా అది మన్లాంటోళ్ళకి దీవిన కాదా...''

''ఒసే... సుందరమ్మా... నన్నేదో ఊరడిత్తాకి ఇట్టా సద్దిపెడతున్నావుగాని నీకు మాత్రం నీ కొడుకంటే ఇట్టంకాదా? ఆణ్ణి ఎవడేమాట వొంకరగా మాట్టాడినా నీకు మాత్రం బాదేకదా?''

''అవునమకో'' అంది సుందరమ్మ...

బుల్లి సత్తిగాడి కన్ను ఇంకా ఎర్రబడుతూనే ఉంది.

మనస్సు సెగలు పొగలుగా తగలడుతూనే ఉంది.

''ఒరే పదమారావూ... ఇయేళ నీమేట్టారు సెప్పాడు.

శానాబాగా పదువుతున్నావంట... అంతేకాదురా— శానా గొప్పోడివి కూడా కావాల్రా...''

ఆవేశంతో కూడిన ఆనందభాష్పంతో అలా అనే సమయానికి పద్మారావు నిద్దరోతున్నాడు.

దొడ్లోంచి బిందె—చెంబూ—నీళ్ళూ కలిసిన చప్పుడు ఉండుండీ వినిపిస్తుంటే సాలోచనగా ఒక్క నిమిషం కళ్ళు మూసుకున్నాడు బుల్లి సత్తిగాడు.

# నెలకో... రెణ్ణెళ్ళకో ఓ ఉద్యోగ ప్రకటన్నదానికోసం చేంతాడు ఖర్చు!

పద్మారావు 'ఎలిమెంటరీ' అయ్యాడు.

ఆరంభ విద్య పూర్తయింది.

హైస్కూలు మెట్టయ్యాడు.

నాలుగక్షరాలు తెలకెక్కాయి.

కాలేజీ వరండా కూడా అయిపోయాక డిగ్రీ కాగితాన్ని దిగ్విజయంగా పుచ్చుకుని తన పేరు పక్కన స్కెచ్ పెన్‌తో మరో రెండు ఇంగ్లీషు లెటర్స్ అధికంగా కూడా రాసుకోవడం మొదలెట్టాడు... అదీ ప్రోగ్రెస్.

"కరణంగోరి పెద్ద కూతుర్ని పొత్తకం జూసి మావోడి ఉజ్జోగం ఎప్పుడొత్తాదమ్మా" అని అడిగేను.

అయిదు కాయితం ఉప్పుకుని ఆయమ్మ అన్నాది కదా — ఇంకా ఆర్నెల్లు పడతాదే సుందరమ్మా......"

బుల్లిసత్తిగాడి దగ్గుతో సుందరమ్మ ఆగింది.

అంతట్లోకి పద్మారావూ వచ్చేడు.

"ఎల్లమ్మ తల్లికి ఏట పోతుఏశాకా మంగలి మల్లిగాడి మనవడికి ఉజ్జోగం వచ్చిందంట..." మొగుడట్టా అనగానే సుందరమ్మ కాస్సేపు నిశ్శబ్దమైంది.

"నిరుడు మారెమ్మ తల్లికి కోత్తానన్న కోడిపెట్టని ఇయ్యేళదాకా కొయనేలేదు... ఎదవ బతుకని ... ఎదవ బతుకు...సీ..."

సుందరమ్మ తనమిత్తనే బోలెడు జాలిపడింది తమ బతుకుల్ని తనదైన భాషలో విమర్శించి గోడకి బాధగా — ఆవేదనగా — ఆందోళనగా — అన్నీ కలగిసిన ఓ నిట్టూర్పుగా వేరబడింది.

"ఉద్యోగం రావాలంటే పేపర్లో పడాలి. అప్లికేషను పెట్టాలి. వాళ్ళు పిలవాలి. అందులో సెలెక్టు అవ్వాలి... అదంతా పెద్ద తతంగం. మీకు అదేవీ తెలియవు..."

పద్మారావు చెప్పుతుంటే ఆ రెండు నోళ్ళూ రెండు ఆకాశాల్లా తెరుచుకుపోయాయి.

★★★★


పద్మారావు ఉద్యోగానికి వెళ్తున్నాడు.

కానీ అది అంతకంతకూ ఆకాశపుప్పు అయిపోసాగింది.

రోజుకోసారి ఆపువ్వొంక పారిజాతాన్న చూసినట్లు చూసి

కొన్ని క్షణాలు దెబ్బతిన్న లేడి పిల్లలా అవుతుంటాడతను.

ఆ సమయానికి ఎవరో ఒకళ్ళొచ్చి "ఏవిట్రా పద్మా అలా ఉన్నావ్" అనో "ఒరే పదమా ఏంట్రా ఆలోసిత్తన్నావ్" అనో పలకరిస్తే మనస్సు ఓ




పట్టాన సరైన స్థితికి రాదు... అదీ ప్రస్తుతం జరుగుతున్న కథ...

వారానికో ... నెలకో....రెణ్ణెళ్ళకో ఏదో ఓ ఉద్యోగప్రకటన... దానికోసం చేంతాడు ఖర్చు. ఇంట్లో ఉన్న కాస్త సామానూ ఆ ఖర్చుల కోసమే కరిగిపోతోంది.

ఇంటర్వ్యూల పేరుతో అంతులేని హింసకు గురవుతున్న సంగతి గ్రహింపుకొచ్చినా మనసు మూలల్లో ఏదో రవంత ఆశ తళుక్కున మెరసి "పోనీ ఈసారికి చూడరాదూ" అని చెప్పినట్లని పించి బయల్దేరతాడతను. కానీ ఫలితం హుళక్కి. కొన్నిసార్లయితే ఇంటర్వ్యూలు వాయిదా పడుతుంటాయి. ఒకసారి పద్మారావుకి కోపం వచ్చి ఓ పేరున్న పత్రిక్కి పెద్ద ఉత్తరం రాశాడు. ఆ ఉత్తరంలోని శైలినీ, ఉపయోగించిన భాషనీ, భావావేశాన్నీ, ఆఖరికి ఆ వాయిదా వేసినవాళ్ళు

## 'సర్' తెలుగు వర్షన్‌లో 'వెంకటేష్'



'అనాడి' చిత్రం తర్వాత హిందీ నిర్మాతల దృష్టి వెంకటేష్ మీద పడింది. హిందీ లో 'మహేష్ భట్' దర్శకత్వం వహించిన 'సర్' చిత్రాన్ని నిర్మాత 'ముఖేష్ భట్' తెలుగులో పునర్నిర్మించాలని ఆలోచిస్తున్నాడు. ఆ తెలుగు చిత్రంలో నసీరుద్దీన్ షా పాత్రను వెంకటేష్ చేత చేయించాలని ముఖేష్ భట్. 'సర్' ప్రింటుతో సహా హైద్రాబాద్ వచ్చి వెంకటేష్ డేట్సు కోసం ప్రయత్నిస్తున్నాడట!

సైతం మెచ్చుకున్నారు.

"మనోడిపేరు పేపర్లో అడ్డదంట—సూసే వా..." అంది సుందరమ్మ. అప్పుడు

"సదూదాని మాలోకాన్ని నాకేటి తెలుస్తాదే— ఎదవది... నువ్వయినా సదూకున్నావు గాదు..." బుల్లిసత్తిగాడు సుందరమ్మని దగ్గరగా తీసుకున్నాడు.

"మనోడికి ఉజ్జోగం సేతికొత్తాదంటావా?"

సుందరమ్మ కన్నీరూ— బుల్లిసత్తిగాడి కన్నీరూ ఏకమైంది.

"ఏమో?" అనే మాటని మింగుతూ అతడు రోడ్డువైపు సాగిపోయాడు.

★★★★

"కోమిటి పద్దయ్య కంగారు ఎట్టేత్తన్నాడు. పండగ దాకా ఆగు అన్నా ఇనిపిచ్చుకుంటంలేదు" బుల్లిసత్తిగాడు చలికిల పడుతూ అన్నాడు.

గొయ్యి గిన్నెలో అన్నం పెట్టి అందులో వేట మాంసం ముక్కల్ని వేస్తోన్న సుందరమ్మ "ఏట మాంసం తెప్పిచ్చా. పుల్ల మావిడి కాయకోసం తిరిగినా అద్దొరకలేదు. కలుపేం ఎయిలేదు.. ఉత్తి దేవాండేసాను.."

"కోమిటి పద్దయ్య కంగారు ఎట్టేత్తన్నాడు" మళ్ళీ అదే మాటను తిరిగి ఉచ్చరించాడు.

అప్పటికి గాని సుందరమ్మ ఆ మాట వినిపించుకోలేదు.

గుండెకాయ ముక్కల్ని మింగేశాకా 'మూలుగు ముదుసు'ను ములక్కాయముక్కని లాగుతున్నట్టు లాగసాగేడు. ఉత్తినోటినే మెత్తటి ముక్కనములుత్తా సుందరమ్మంది.

"మన పద్దయ్యకి ఉజ్జోగమొచ్చిదాకా ఆగమ్మనాదూ" పంటికింద ముదుసుపడి తినడం కాస్సేపు ఆగింది.

కుక్క ఒకటి తినిపారేసే ముదుసులకోసం నాలుకను వేలాడేస్తూ ఎదురు చూస్తోంది.

"మన పద్దయ్యకి ఉజ్జోగ మొచ్చేసరికి మనం సచ్చిపోతమేమోనే" అన్నాడు బుల్లిసత్తిగాడు.

ఒక తల్లిగా సుందరమ్మ పమిటతో కళ్ళొత్తుకుంది. కూర తాలూకు కారం ఘాటుకి అతడి ముక్కువెంట నీళ్ళొస్తున్నాయ్. చల్లపోసుకుని చేయి కడుక్కునేసరికల్లా పద్మారావు సైకిలు మీద వచ్చాడు. స్టాండయినా వేయకుండా అరుక్కి జేరేశాడు. కాళ్ళయినా కడగటం మర్చిపోయి లోనికొచ్చేశాడు. "అమ్మా" అని అమ్మని పిలిచేడు.

బుల్లిసత్తిగాడు పలికేడు.

"ఏంట్రానాన్నా... ఎక్కడేనా ఏమయినా దొరికిందా?" అన్నాడు లంకపుగాకు మట్టని అలవాటుగా తగలేస్తూ—

పద్మారావు నోటివెంట "పదివేలు" అనే పదం మంత్రంలా ఒకే విధంగా పలుసార్లు పలకడంతో.

"ఏరా అయ్యా — పదివేలంటన్నావేంటి" అని వివరణ కోరింది మాతృమూర్తి సుందరమ్మ.

పితృపాదుల వారి నోట్లో లంకపుగాకు మట్ట నిరభ్యంతరంగా వెలిగిపోతోంది.

"ఓ ప్రయివేటు స్కూలు వాళ్ళు పదివేలిస్తే ఉద్యోగం ఇస్తానన్నారు. ముందు మాత్రం నెలకి వాలుగొందలిస్తారు. ఆ తర్వాత గవర్నమెంటులో కలిశాకా పూర్తి జీతం వచ్చేస్తుంది. ఈలోగా ట్రయినింగూ అదీ పూర్తిచేసుకోమన్నారు".

ఆ తల్లిదండ్రులిద్దరికీ తమ పుత్రరత్నం ఏమి చెప్తున్నాడో అస్సలు అర్థం కాలేదు.

"పదివేలు.. శానా పెద్ద అంకె.."

బుల్లిసత్తిగాడు మట్టను పారేస్తూ అన్నాడు... "ఉంటానికిల్లా తింటానికి తిండీ లేనోళ్ళం. నిన్ను సదివించి ఇంతోణ్ణి జేసేసరికే మా నడుములు ఒంగిపోయి మా బతుకులు తెల్లారిపోయినయ్".

సుందరమ్మ కొడుకును సూటిగా చూడలేక తలతిప్పుకుంది. ఆమె మాతృ హృదయం బద్దలైంది. కనులవేదిక మీద కన్నీటి కలకలం...

ఉండేకొద్దీ తల్లిదండ్రులు మౌనమైపోయా

కొడుకు తనే ప్రశ్నా తనే జవాబుగా అయిపోయాడు.

ఇంతలో కోమటి పద్దయ్య వచ్చాడు.

"మనిషికి సిగ్గుండాలయ్యా. నీ తల్లిదండ్రుల బాకీ ఒకటి నీ బాకీ ఒకటీ కాదు. చదువూ చట్టుబండలూ అని చెప్పి నా దగ్గర డబ్బంతా కాజేశారు. నీకు ఉద్యోగం వస్తుందో ఛస్తుందో తెలీదు. సాయంత్రం నాలుగ్గంటలకి అగొా పైసలతో కట్టక పోయారో మీ పరువూ మర్యాదా మిగలవు జాగ్రత్త..."

కోమటి పద్దయ్య బొర్ర ఊపుకుంటూ ఆయాస సహితంగా ఇచ్చిన చిన్నసైజు లెక్చరుకి పద్మారావు తలకొట్టేసినట్టయింది.

"అలాగే షావుకారుగారూ" అని రెండు చేతులూ పెట్టి దణ్ణంపెట్టాడు పద్మారావు.

ఒక్క నిమిషం వెనక్కి తిరిగి తన సర్టిఫికెట్సు ఉన్న తుప్పు ఇనపపెట్టెను తెరిచి అందులోంచి వాటిని అందుకున్నాడు.

ఇంతలో తుపుక్కున ఉమ్మిన పద్దయ్య భారీ కాయాన్ని లయగా కదిలిస్తూ వెళ్ళిపోయాడు.

పద్మారావు గుడి వైపు నడిచాడు.

ఎల్లమ్మ గుడి — ఎవరూ ఉండరక్కడ.

పిచ్చిమొక్కలూ —ఓ పిచ్చివాడూ తప్ప.

అతను పోస్టుగ్రాడ్యుయేషన్ చేశాడని చెప్పుకుంటారు.

●●●

**పెత్తీ అడుక్కునేవోడు సదివేత్తే, ఉజ్జోగాలు గాల్లోంచి ఊడి పడుతాయా!** ●●●

కానీ ఆ విషయం స్వయంగా మాత్రం చెప్పడు.

పద్మారావును చూసి ఆ పిచ్చివాడు నవ్వాడు.

పద్మారావు తన సర్టిఫికెట్స్ చూసి నవ్వుకున్నాడు.

రత్తమ్మ కొట్టు దగ్గర కేవలం అందుకే కొన్న అగ్గిపెట్టెను బయటికి తీసి పుల్లగీసి వెలిగించి ఆ నిప్పుతో తనవైన యోగ్యతా పత్రాల్ని తగలెయ్య సాగేడు.

ఆ తగలబడిపోతున్న పత్రాల్లో ఒక నటుడు ఉన్నాడు.

ఒక సంగీత సరస్వతి ఉంది.

ఒక మార్క్సుల నవాబు ఉన్నాడు.

అన్నిటికీ మించి ఓ విస్పహోయుడున్నాడు.

ఒక నవభారత నిర్మాత తన యోగ్యతా పత్రాల్ని కాల్చుకుంటుంటే పిచ్చివాడికి మరింత పిచ్చెక్కి కెవ్వున అరిచాడు.

ఎల్లమ్మ తల్లి మూగగా చూస్తోంది.

ఉద్యోగం లేనిది ఇక పిల్లనిచ్చేది ఎవరు? తనకి పెళ్ళి అనే ప్రస్తావన ఎక్కడ... తనలాంటి వాళ్ళకి పెళ్ళీ చావూ అన్నీ ఒకటే...

ఎన్నో ఆశలు పెట్టుకుని అన్నీ అమ్మి చదివించిన తల్లీ తండ్రి చావడానికి సిద్ధంగా ఉన్నారు.

సాయంత్రం వరకు ఇచ్చిన గడువు తర్వాత పద్దయ్య వచ్చి నిజంగా చంపినా చంపుతాడు. ఇంకా ఎందరో అప్పులవాళ్ళు. అందరికీ వందనాలు. తన కళ్ళెదుట తనకు జన్మనిచ్చిన వాళ్ళు చచ్చిపోవడం తనకి ఇష్టంలేదు. అలాగని తను బతికి వాళ్ళని బతికించలేడు. తనలా ఎందరో? ఎక్కడుంది లోపం? చదువుకునేవాళ్ళలోనా? చదువుకొనే వాళ్ళలోనా? ఉద్యోగాల కోసం తిరిగే వాళ్ళలోనా? ఉద్యోగాలు తెమ్చుకునే వాళ్ళలోనా?

ఈ వ్యవస్థను ఆడించేది ఎవరు? ఆడేదెవ్వరు? ఆటలో ఓడేదెవ్వరు? ఒక మధ్య తరగతి నిరుద్యోగిగా తనకి ఏ మార్గం కానరాక అదే రోజు రాత్రి చిన్న మునసబు చేపల చెరువులో దూకేశాడు. ఎవరో ఎగస్పార్టీ వాళ్ళు కలిపిన విషానికి పైకి తేలిన చేపలతోపాటు పద్మారావు కళేబరమూ తేలింది ఆ మర్నాటికి.

పద్మారావు ఓడిపోయి చనిపోయాడో చనిపోయి గెలిచాడో కాని అతగాడు చదువుకీ ఉద్యోగానికీ బతుక్కీ వ్యవస్థకీ మధ్య నలిగి నశించిపోయాడన్నది మాత్రం ఒక నిజమైన నిజం.

పేరు: యస్. రమేష్, వయస్సు: 28 సం., క్వాలిఫికేషన్: ఇంటర్మీడియట్ పాస్, ఎక్స్‌పీరియన్స్: అయిదు సం.రాలుగా సేల్స్‌మెన్‌గా, క్లర్క్‌గా, సేల్స్ రిప్రజెంటేటివ్, ప్రైవేట్ స్కూల్ టీచర్‌గా, కోరుకునే ఉద్యోగం: హైద్రాబాద్ పరిసర ప్రాంతాలలో ఏ ఉద్యోగమైనా చేయాలని వుంది. చిరునామా: యస్. రమేష్ ఇ.నెం. 13-6-407/1, కార్వాన్‌రోడ్, రాంసింగ్‌పురా, హైద్రాబాద్.





పేరు: బి. సత్యనారాయణ, వయస్సు: 28 సం.రాలు, క్వాలిఫికేషన్: ఐ.టి.ఐ.(ఫిట్టర్) పాస్, అప్రంటెన్‌షిప్, కోరుకునే వుద్యోగం: ప్రభుత్వ లేక ప్రయివేట్ కంపెనీలలో 'ఫిట్టర్'గా చేయాలని, చిరునామా: బి. సత్యనారాయణ, సన్నాఫ్: బి. కృష్ణమూర్తి, గ్రామము: కాకరలోయ, పోస్టు: గాంధీగ్రామ్, జిల్లా: విశాఖపట్టణం.

పేరు: యస్. వెంకటేష్, వయస్సు: 22 సం.లు, అర్హత: ఇంటర్ మీడియట్, కోరుకునే వుద్యోగం: ఏ ఉద్యోగం అయినా సరే, చిరునామా: యస్. వెంకటేష్, ఇం.నెం: 11-35, బస్‌స్టాండ్ దగ్గర, జోగిపేట, మెదక్ జిల్లా.





పేరు: జి. రాంగోపాల్, విద్యార్హతలు: బి.ఏ. ఫోటోగ్రఫీ, కోరుకునే వుద్యోగం: ఫోటోగ్రఫీ సంబంధించిన ఏ ఉద్యోగమైన, చిరునామా: జి. రాంగోపాల్, మౌనిక స్టూడియో, గోరంట్ల, అనంతపురం జిల్లా.

పేరు: వి. రమేష్‌బాబు, అర్హత: యం.ఏ., ఉద్యోగం: అర్హత తగిన ఉద్యోగం, చిరునామా: వి. రమేష్ బాబు, ప్యాలగర్తి పోస్టు, కొడుమూరు మండలం, కర్నూలు జిల్లా.

